మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :222 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 10-01-2025 పేజీలు :4 వెల : 2రూ

## వరంగల్ మహానగరంగా ఎదగడానికి వీలుగా విమానాశ్రయానికి రూపకల్పన

**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ మహానగరంగా ఎదగడానికి వీలుగా విమానాశ్రయానికి రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సూచించారు. వరంగల్ (మామునూరు) విమానాశ్రయ భూ సేకరణ, ఇతర ప్రణాళికలపై ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (%×జజజ%)లో ముఖ్యమంత్రి గారు సమీక్ష నిర్వహించారు.

ఆయా దేశాల పెట్టుబడులు ఆకర్షించేలా వరంగల్ విమానాశ్రయం ఉండాలని, దక్షిణ కొరియాతో పాటు పలు దేశాలు తమ పెట్టుబడులకు విమానాశ్రయాలను ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయని ముఖ్యమంత్రి గారు వివరించారు.

కొచ్చి విమానాశ్రయం అన్ని వసతులతో ఉంటుందని, దానిని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వరంగల్ అవుటర్ రింగు రోడ్డు, రేడియల్ రోడ్లు విమానాశ్రయానికి అనుసంధానంగా ఉండాలని చెప్పారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఖమ్మం, కరీంనగర్, నల్గొండ జిల్లాల ప్రజలు భవిష్యత్‌లో వరంగల్ విమానాశ్రయం నుంచే రాకపోకలకు వీలుగా రహదారులు నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

టెక్స్‌టైల్స్‌తో పాటు ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల అభివృద్ధితో హైదరాబాద్‌ను ప్రతిబింబించేలా వరంగల్ ఎదిగేలా ప్రణాళికలు ఉండాలని అన్నారు. వరంగల్ విమానాశ్రయం పూర్తయితే మేడారం జాతరతో పాటు లక్నవరం, రామప్ప ఇతర పర్యాటక ప్రదేశాలకు వచ్చే ప్రజలు సైతం దానినే వినియోగించుకుంటారని



సీఎం తెలిపారు.

ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, కొండా సురేఖ గారు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ గారు, ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రేస్ రద్దుతోనే ప్రభుత్వానికి నష్టం

- క్యాబినెట్ ఆమోదం లేకుండా రేస్‌ను సీఎం రద్దు చేయలేదా?
- రద్దుకు కారణమైన ఆయనను ఈ కేసులో ఎందుకు చేర్చలేదు?
- ఫైల్ మూమెంట్‌పై సీఎస్‌కు మీరెందుకు నోటీసులు ఇవ్వలేదు?
- విధానపరమైన నిర్ణయానికి మంత్రి హోదాలో సంతకం చేశా
- ఇందులో అరపైసా అవినీతి లేనప్పుడు ఎందుకోసం అక్రమ కేసు?
- ఎన్ని ప్రశ్నలైనా అడగండి.. ఎప్పుడైనా పిలవండి.. వస్తా.. జవాబిస్తా!
- ఏసీబీ విచారణాధికారులతో మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టీకరణ
- 7 గంటలు.. 82 ప్రశ్నలు.. సూటిగా సమాధానమిచ్చిన కేటీఆర్

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 9 : ఫార్ములా ఈ-కార్ రేసును కొనసాగించకపోవడం వల్ల, ఒప్పందాలను ప్రభు త్వం క్యాబినెట్ ఆమోదం లేకుండా రద్దు చేయడం వల్లనే ఆర్థిక నష్టం వాటిల్లిందని, ఒప్పందాన్ని రద్దుచేసి ప్రభుత్వానికి నష్టం కలిగించిన సీఎం రేవంత్‌రెడ్డిని ఈ కేసులో ఎం దుకు



భాగస్వామిగా చేర్చలేదని ఏసీబీ అధికారులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించినట్టు సమాచారం. ప్రపంచంలో హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు తేవాలని ఫార్ములా ఈ-కార్ రేస్‌ను నిర్వహించామని, దాని నిర్వహణకు సంబంధించిన విధానపరమైన నిర్ణయాలకు మంత్రి హోదాలో సంతకా లు చేశానని ఏసీబీ అధికారుల ప్రశ్నలకు కేటీఆర్ సమాధానమిచ్చినట్టు సమాచారం. ఫా ర్ములా ఈ-కార్ రేస్‌కు సంబంధించి గురువారం ఉదయం ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. నలుగురు విచారణాధికారుల బృందం సుమారు 7 గంటల పాటు.. 82 ప్రశ్నలు అడిగింది. అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు కేటీఆర్ ఓపిగ్గా సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. ఫైల్ మూమెంట్ పైన ఏసీబీ సంధించిన ప్రశ్నలకు 'ఫైల్ మూమెంట్‌కు చట్టపరంగా బాధ్యత వహించే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎందుకు నోటీసు ఇవ్వలేదు?' అని కేటీఆర్ ప్రశ్నించినట్టు సమాచా రం. ముఖ్యంగా క్యాబినెట్ ఆమోదం లేకుం డా డబ్బులు ఎలా బదిలీ చేశారనే అంశం గు రించి ఏసీబీ ప్రశ్నించినప్పుడు.. 'క్యాబినెట్ ఆమోదం లేకుండా రేసును రద్దు చేసిన సీఎం ను బాధ్యుడిగా చేయాల్సి వస్తుంది. ఆ పని ఎందుకు చేయలేదు' అని కేటీఆర్ అడిగినట్టు తెలిసింది. రేసు రద్దు వల్ల జరిగిన నష్టానికి ముఖ్యమంత్రి పైన కూడా కేసు నమోదు చే యాలని కేటీఆర్ కోరినట్టు సమాచారం. కొ న్ని ప్రశ్నలనే తిప్పితిప్పి విచారణ బృందం అడిగినట్టు తెలిసింది.

## బీర్ల ధరల్లో 70% పన్నులే

- పేరుకుపోయిన టీజీబీసీఎల్ బకాయిలు
- అందుకే సరఫరా నిలిపివేయాలనుకున్నం
- మీడియాకు వెల్లడించిన యూబీఎల్





**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 9 తెలంగాణలో బీర్ బ్రాండ్ల వినియోగ ధరల్లో సుమారు 70% ప్రభుత్వ పన్నులే ఉన్నాయని, తమకు నష్టాలు వస్తున్నా కూడా ఇప్పటివరకు కింగ్‌ఫిషర్ వంటి తమ బ్రాండెడ్ బీర్లను వినియోగదారులకు అందిస్తూ వచ్చామని యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. దీనికితోడు తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) నుంచి తమకు భారీగా బకాయిలు ఉ న్నాయని, వాటిని చెల్లించేంత వరకూ తెలంగాణలో తమ బ్రాండ్ బీర్ల సరఫరాను నిలిపిస్తున్నామని స్పష్టం చేసింది. బీరు తయారీ ముడిసరుకు ధరలు పెరిగాయని, బీరు ధరలో తయారీ ధర కేవలం 16 శాతం మాత్రమేనని, అందులో 70% ప్రభుత్వ పన్నులే ఉంటాయని తెలిపింది. కంపెనీకి సకాలంలో చెల్లింపులు జరగడం లేదని, నష్టాలతో వ్యాపారం చేయలేకే తెలంగాణకు బీర్ల సరఫరా నిలిపివేయాలని నిర్ణయించినట్టు స్పష్టం చేసింది.

రెండేండ్ల నుంచి రూ.702 కోట్ల బకాయిలను కార్పొరేషన్ విడుదల చేయకపోవడం, బీరు మూల ధరను సవరించాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు యూబీఎల్ తెలిపింది. ఈ మేరకు యూబీఎల్ ప్రతినిధులు ఆబారీ శాఖ డైరెక్టర్ సీహెచ్ హరికిరణ్‌ను నాంపల్లిలోని ఆబారీ భవన్‌లో కలిసి లేఖను అందించారు. మరోవైపు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూప ల్లి కృష్ణారావును కూడా కలిసినట్టు తెలిసింది.

## ఎన్నారైల కోసం ప్రత్యేక టూరిస్ట్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ





**నమస్తే హైదరాబాద్ :** 18వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ సహా అతిథులు ఉండగా.. తొలి స్వాగత గీతం 'బసుధైవ కుటుంబం'ను ప్రదర్శించారు. అనంతరం విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎన్నారైలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విదేశాంగ మంత్రి ప్రసంగం అనంతరం ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సదస్సులో రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగాలూ ప్రవాస సమాజాన్ని ఉ ద్దేశించి ప్రసంగించారు. ఈరోజు ఉదయం 10.45 గంటల ప్రాంతంలో ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించగా, తర్వాత ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్‌కుఆయన పచ్చజెండా ఊపి రిమోట్‌గా ప్రారంభించారు. తరువాత లను ఉద్దేశించి, మోదీ ఇలా అన్నారు. "మిత్రులారా, మేము మీ సౌలభ్యం, సౌకర్యానికి చాలా ప్రాముఖ్యతనిస్తాము. మీ భద్రత, శ్రేయస్సు మా మొదటి ప్రాధాన్యత. మన విదేశీ భారతీయులు ఎక్కడ ఉన్నా, సంక్షోభ సమయాల్లో వారికి సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాము. నేటి భారత విదేశాంగ విధానానికి మార్గదర్శక సూత్రాలలో ఇదీ కూడా ఒకటని పేర్కొన్నారు.

## టికెట్ ఏదైనా యాప్ ఒక్కటే.. అందుబాటులోకి "మీ టికెట్"..!



**నమస్తే హైదరాబాద్ :** ఇక నుంచి టికెట్ ఏదైనా 'మీ టికెట్' యాప్ ఒక్కటీ మీ దగ్గరుంటే చాలు. ఆర్టీసీ, మెట్రో టికెట్లు, తెలంగాణలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో దర్శనం, ఇతర సేవలు లభించనున్నాయి. ఇందుకు సంబంధించిన టికెట్లు, పార్కులు, ఇతర పర్యాటక స్థలాల్లో క్యూలైన్లలో నిరీక్షించాల్సిన అవసరం లేదు. ఒకే ఒక్క క్లిక్‌తో మీసేవ రూపొందించిన టికెట్ యాప్ లో ఎంట్రీ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సర్వీసెస్ డెలివరీ(ఈఎస్డీ) రూపొందించిన అడ్వాన్స్‌డ్ 'మీ టికెట్' యాప్ ను ఐటీ, పరిశ్రమల మంత్రి

2లో

# టికెట్ ఏదైనా యాప్ ఒక్కటే..
# అందుబాటులోకి “మీ టికెట్”..!

శ్రీధర్ బాబు గురువారం(జనవరి 9) సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు.ప్రజలకు సుపరిపాలన అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ సాయంతో పౌర సేవలను ప్రజల ముంగిటకు చేరవేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో సంబంధిత నిపుణులను భాగస్వామ్యం చేస్తున్న మంత్రి. అన్ని రకాల టికెట్ బుకింగ్స్ ను ఒకే ప్లాట్ ఫాంపైకి తెచ్చేందుకు వీలుగా ఈ యాప్ ను రూపొందించామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి తరహా యాప్ లను మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఈ యాప్ లో తెలంగాణలోని 15 ప్రముఖ దేవాలయాలు, 129 పార్కులు, 54 బోటింగ్ ప్రదేశాలు, జూ, మెట్రో, ఆర్టీసీ, మ్యూజియాలు, ప్లే అండ్ ఎంటర్ టైన్ మెంట్ జోన్స్ కు సంబంధించిన టికెట్లను తీసుకోవచ్చని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంతేకాకుండా ఈ యాప్ ద్వారా జీహెచ్ఎంసీ పరిధిలోని కమ్యూనిటీ హాళ్లు, జిమ్ లు, స్పోర్ట్ కాంప్లెక్స్ లను బుకింగ్ చేసుకోవచ్చు. మీరు ఎంచుకున్న లొకేషన్ కు సమీప ప్రాంతాల్లోని చూడదగిన ప్రదేశాలుంటే.. ఆ సమాచారం కూడా యాప్ లో ఆటోమేటిక్ గా కనిపిస్తుందని మంత్రి తెలిపారు. ‘ఈ యాప్ ను చాలా సులువుగా వినియోగించుకోవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చు. ఇతర ప్లాట్ ఫాంల మాదిరిగా ఈ యాప్ లో అదనంగా ఎలాంటి ఛార్జీలను వసూలు చేయం’ అని మంత్రి వివరించారు.

## నమస్తే హైదరాబాద్ క్యాలెండర్ఆవిష్కరించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**దేవర్పుల జనవరి 09 (నమస్తే హైదరాబాద్):** నమస్తే హైదరాబాద్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ,ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా దేవర్పుల మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావాలని కోరారు. పత్రికలు నిజాలు నిర్భయంగా రాస్తూ ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలని తెలిపారు. ప్రజా సమస్యలను చూపించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో, నమస్తే హైదరాబాద్ రిపోర్టర్ రామగిరి సోమేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, పాలకుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధర్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సృజన్ నాయక్, మోలుగురి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాగారం పత్తి మిల్లును ఆకస్మిక తనికి చేసిన - సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 9)**
నాగారం మండల కేంద్రంలో గల పత్తి మిల్లులో పనిచేసే ఒక బీహార్ రాష్ట్రానికి చెందిన కూలి మరణించడంతో విషయం తెలుసుకున్న సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పత్తి మిల్లును ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఆ కూలి కుటుంబానికి తగిన నష్ట పరిహారం చెల్లించాలని పత్తి మిల్లు యజమానిని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అనురాధ , సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు , నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఆకుల ప్రతాప్,నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ యాకుబ్ వలి ,నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు దశరథ , జాజుల వీరయ్య,పానుగంటి నరసింహ, నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో నే సంపూర్ణ అభివృద్ధి సాధిస్తాం

## విద్య వాలంటరీ సాలరీ అందించినదొంతిరి హరి శంకర్ రెడ్డి

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** ఇక్కుర్తి గ్రామ అభివృద్ధి ప్రధాత పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తమ స్వగ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచి విద్యా రంగాన్ని మెరుగుపరచడానికి, నాణ్యమైన విద్యా అందించడానికి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటస్తూ, చక్కగా చదువుకోవాలని మీకు అవసరమైన అన్నిరకాల వసతులు సమాకురుస్తానని, 10వ తరగతి లో మంచి గ్రేడ్ తెచ్చుకొని ఉపాధ్యయులకు, తల్లితండ్రులకు, ఊరికి మంచిపేరు తేవాలని తెలిపారు. ఉపాధ్యాయుల కొరతను తీరుస్తూ, విద్యవాలంటరిలను కొనసాగిస్తానని తన పుట్టిన ఊరి ఋణం తీర్చుకోవడానికి నాకు ఒక గొప్ప అవకాశంగా భవిస్తున్నని తెలిపారు..అదే విధంగా పాఠశాలలో విద్యా వాలంటీర్ కు సాలరీని ప్రధానోపాధ్యాయులు సమక్షంలో అందించారు.

అనంతరం గ్రామ వాస్తవ్యులు కోరుటూరి బాలరాజు అనారోగ్యం తో బాధపడటంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.

ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాసచార్యులు,గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..





## అన్నోజిగూడ లో ఎలక్ట్రిక్ మిషన్ సారిపై కుండలు చేస్తున్న వారిని శాలువా కప్పి సత్కరించిన కొండల్ రెడ్డి



**పోచారం డిసెంబర్ 9 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ లో ఎలక్ట్రిక్ మిషన్ సారిపై కుండలు చేస్తున్న రాజును నుశాలువా కప్పి సత్కరించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. కొండల్ రెడ్డి మాట్లాడుతూ కులవృత్తులను కాపాడుకోవాలని అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొవాలిని కోరారు.
ఈ కార్యక్రమం లో అన్నోజిగూడ కుమ్మరి సంఘం అధ్యక్షులు రదరం శ్రీశైలం, నాయకులు రదరం యాదగిరి,పెంటయ్య, మల్లేశ్ మహేష్, శ్రీకాంత్ ,బాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)**
దేవరుప్పుల మండల కేంద్రంలోని నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ అందుబాటులో సమాచారం ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలన్నీ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ఆరు గ్యారెంటీలలో మహిళకు బస్సు ఫ్రీ 500 రూపాయలకే గ్యాస్, రైతులు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ.





200 యూనిట్లు వరకు ఫ్రీ కరెంటు. అనేక సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులు ఎంపీటీసీలు,ఎంపీపీలు, జెడ్పిటిసి లు గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసమే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన స్థానిక సంస్థ ఎన్నికలలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, ఎస్టీ సెల్, బిసి సెల్,ఎస్సీ సెల్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి మండల అధ్యక్షుడిగా నారాయణదాసు నాగరాజు

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 9:** బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నారాయణదాసు నాగరాజు ఎంపికయ్యారు.ఈ మేరకు ఆయన ఎంపికైనట్లు సూర్యాపేట జిల్లా ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ నాగు రావు నామోజీ నుండి నియామక పత్రాలు అందజేశారు. ఈయన ఎంపిక పట్ల బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్, బిజెపి నాయకులు అంబటి రమేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# యువత సమాజంలో రుగ్మతల ను రూపుమాపేందుకు కృషి చేయాలి - డీఎస్పీ రవికుమార్

**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 9)** యువత సమాజంలో రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేయాలని సూర్యాపేట జిల్లా డిఎస్పి రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ, వాలిబాల్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రఘువీర్ రెడ్డి, ఎంపీడీవో మారయ్య, ఎస్సై ఐలయ్య,క్రాంతి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విక్రమ్, అధ్యక్షులు చిరంజీవి,ఉపాధ్యక్షులు ఉపేందర్, కూరం



వెంకన్న, దేవరకొండ మురళి, చంద్రశేఖర్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ భారం కాదు..... భరోసా




- ప్రాణానికి రక్షణ కవచం హెల్మెట్
- హెల్మెట్ వాడకం పై అవగాహన కల్పించిన తుంగతుర్తి సీఐ మరియు ఎస్ఐ

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 9:** సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం తుంగతుర్తి మండల కేంద్రంలో పోలీసులు ద్విచక్ర వాహనాలతో హెల్మెట్‌లతో ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రత నెల కార్యక్రమం దృష్ట్యా హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత మరియు దాని ఉపయోగాల గురించి వివరించారు.ద్విచక్ర వాహనాలు నడిపితే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీను నాయక్ అన్నారు. మండల కేంద్రంలో వాహనదారులకు, యువతకు రోడ్డు ప్రమాదాలపై ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డుపైకి ద్విచక్ర వాహనం వస్తే తప్పనిసరిగా హెల్మెట్ తోనే రావాలని అవగాహన కల్పించారు. శిరస్త్రం లేకుండా వాహనం నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు భద్రతలో భాగంగ రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సబ్ ఇన్స్పెక్టర్ రుద్ర క్రాంతికుమార్ మరియు సిబ్బంది ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ స్టేడియంలో సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ రూబీ జూబ్లీ సెలబ్రేషన్స్..





**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ రూబీ జూబ్లీ సెలబ్రేషన్స్ లో భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , మాజీ ఎంపీ శ్రీ మహమ్మద్ అజారుద్దీన్ లతో కలిసి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో రూబీ జూబ్లీ సెలబ్రేషన్స్ లో భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయమని టగ్ ఆఫ్ వార్,త్రో బాల్,ఖో,ఖో,క్రికెట్ మరియు రన్నింగ్ వంటి ఆటలు నిర్వహించడం జరుగుతుంది , పిల్లలలో దాగిన సృజనాత్మకతను వెలికి దీయడానికి ఎంతగానో తోడపడుతుందని అన్నారు. పిల్లలకు చదువు తో పాటు క్రీడలు ఎంతగానో ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్, అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా మరియు సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ ఇసాక్ లజర్స్, ప్రిన్సిపాల్ కమర్ జాన్ ఇసాక్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలి: రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం, రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా, సంస్థాగతంగా పార్టీ తీసుకున్న నిర్ణయాలలో భాగంగా నియోజకవర్గంలో డివిజన్ల వారిగా నూతన నాయకులకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పాటిష్టత దృష్టిలో పెట్టుకొని పార్టీ కొత్తగా అధ్యక్షులను నియమించింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ కాలనీ, పాపిరెడ్డి నగర్, మియాపూర్, లింగంపల్లి, గచ్చిబౌలి, వివేకానంద నగర్, హఫీజ్పేట్ , చందానగర్ డివిజన్లకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీందర్ రావు, నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో నూతన నాయకులను డివిజన్ అధ్యక్షులుగా నియమించారు.



# టిపిటిఎఫ్ నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన మండల విద్యాధికారి కళావతి




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల విద్య వనరుల కేంద్రంలో తెలంగాణ ప్రోగ్రెసిన్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ డైరీలను శుక్రవారం మండల విద్యాధికారి జి.కళావతి మరియు హెచ్ఎం శ్రీ రాజేందర్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎంఈఓ కళావతి మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధి సాధించడంలో రాష్ట్ర స్థాయి నుండి దేవరుప్పుల మండలంలో ముందు వరుసలో ఉండే విధంగా తాము చేసే కృషితో ఒక సామాజిక స్పృహ కలిగి నీ బద్దతో ఉపాధ్యాయ విద్యారంగా సమస్యల సాధనలో టి పి టి ఎఫ్ కృషి చేసే భాగ్య స్వాములు కావాలని కోరారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో టి పి టి ఎఫ్ బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు ఎం లక్ష్మణ్. జోగు వరప్రసాద్. ఉపాధ్యాయులు అరుణ శోభారాణి. సుల్తానా. జి అనిత,తదితరులు,పాల్గొన్నారు

# పోలీస్ సేవలపై ప్రజా అభిప్రాయాలు తెలియజేయాలి - సిఐ రఘువీర్ రెడ్డి






**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 9)** పోలీస్ సేవలపై ప్రజా అభిప్రాయాలు తెలియజేసేందుకు క్యూఆర్ కోడ్ ను ప్రభుత్వం ప్రవేశ పెట్టింది అని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. పోలీస్ సేవలపై ఎవరైనా అభిప్రాయాన్ని తెలియజేయాలంటే గూగుల్ క్రోమ్ లోకి వెళ్లి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి పిటిషన్, ఎఫ్ఐఆర్,ఈ చలాన్, పాస్పోర్ట్ విచారణ ఇతర అంశాలపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయవచ్చని సూచించారు. దీని ద్వారా పోలీసు వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఐలయ్య,హెడ్ కానిస్టేబుల్ వెంకన్న,కానిస్టేబుల్ లావణ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా మీసాల అరుణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**ఘట్కేసర్ జనవరి 9 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కూడలి వద్ద మీసాల అరుణ్ కుమార్ పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించిన పలు సంఘాల సభ్యులు, నాయకులు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఘట్కేసర్ ఎమ్మార్పీఎస్ సభ్యులు, అంబేద్కర్ యువజన అధ్యక్షులు, సభ్యులు, బీసీ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో .....

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పీఏసీ ,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి నియోజవర్గంలో పలు కాలనీలలో రూ. 3 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు చందానగర్,మియాపూర్,కొండాపూర్,గచ్చిబౌలి డివిజన్ లలో ఆయా డివిజన్ ల కార్పరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్,హమీద్ పటేల్,గంగాధర్ రెడ్డి లతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జనవరి 9(నమస్తే హైదరాబాద్)**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం (10.01.25) రోజున విద్యుత్ అంతరాయం ఉందని ఏ ఈ యశ్వంత్ కుమార్ తెలిపారు. ఉదయం 10:00నుండి మధ్యాహ్నం 14.00 గంటల వరకు ,విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఘనపూర్ విలేజ్, బొక్కను కూడా అగ్రికల్చర్, చందుపట్ల కూడా అగ్రికల్చర్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# హుజుర్నగర్ కు బై పాస్ రోడ్

## -అధికారులతో సమావేశం అయిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రానికి బైపాస్ రహదారి ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో సమావేశమయ్యి తగిన రీతిలో ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. జడ్చర్ల నుండి కోదాడ వరకు జాతీయ రహదారి విస్తరించిన నేపథ్యంలో పెరిగిన ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బైపాస్ రోడ్ నిర్మాణానికి అంకురార్పణ చుట్టారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించడంతో పాటు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు బైపాస్ రోడ్ ఏర్పాటు సరైన మార్గమని భావించిన ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానేజాతీయ రహదారుల రోడ్లు,భవనాల శాఖాధి కారులు పలు రకాలుగా రూపొందించిన బైపాస్ రహదారి నమూనాలను గురువారం ఆయన పరిశీలించారు. అందుకు ఎటువంటి అభ్యంతరాలు తలెత్తకుండా ఉండేందుకు గాను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈ బైపాస్ రహదారి ఏర్పాటుతో మొత్తం హుజుర్ నగర్ నియోజకవర్గానికి ప్రయోజనం కలగడంతో పాటు దూరప్రాంతల నుండి వచ్చే వాహనాలు నేరుగా కోదాడ,ఖమ్మం, విజయవాడలకు నేరుగా వెళ్లేందుకు వెసులు బాటుగా ఉంటుంది. నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి,నేరేడుచర్ల మండలాలకు చెందిన ప్రజలు హుజుర్ నగర్ తో సంబంధం లేకుండా నేరుగా కోదాడ ఆపై ప్రాంతాలకు వెళ్లేందుకు వెసులుబాటు కలుగుతుంది. రాయనిగూడెం వద్ద మొదలయ్యే ఈ బైపాస్ రోడ్ నేరుగా మాధవరాయని గూడెం వద్ద హుజుర్ నగర్-కోదాడ రహదారి మార్గం మధ్యలో ఉన్న ఎన్.ఎస్.పి కెనాల్ వద్ద కలుస్తుంది. ఈ మేరకు గురువారం రోజున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ రహదారుల విభాగానికి చెందిన రోడ్లు భవనాల అధికారి శ్రీధర్ ఇతర అధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు తన్నీర్ మల్లికార్జున్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మీరూ చీకట్లో మొబైల్ ఫోన్స్ వాడుతున్నారా?



చాలా మంది ఉదయం నిద్రలేవగానే చేసే మొదటిపని, రాత్రి నిద్రకు ముందు చేసే చివరి పని మొబైల్ ఫోన్ చూడటం. నేటి కాలంలో ఈ చర్య సర్వసాధారణమై పోయింది. చీకట్లో మొబైల్ ఫోన్లను వాడే ట్రెండ్ రోజురోజుకూ పెరుగుతోంది. రోజువారీ పనులు ముగిశాక, మొబైల్ ఫోన్ మీద కన్ను వేయకపోతే చాలా మందికి నిద్ర పట్టదు. నిజానికి, ఇలా రాత్రిపూట చీకట్లో మొబైల్ ఫోన్ ఉపయోగించడం ప్రమాదకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇది కళ్లపై తీవ్ర ప్రభావం చూపుతుందట. రాత్రి పడుకునే ముందు సోషల్ మీడియాను స్క్రోల్ చేయడం, ఈమెయిల్ చెక్ చేయడం, మొబైల్ ఫోన్‌లో వీడియోలు చూడడం దాదాపు సర్వసాధారణమైపోయింది. చీకటిలో ఫోన్‌ని ఉపయోగించడం వల్ల కళ్లపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. చీకటిలో ఫోన్ చూస్తున్నప్పుడు, ప్రకాశవంతమైన కాంతి కళ్లపై పడుతుంది. ఇది కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా మెదడు, నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది.

చీకట్లో మొబైల్ ఫోన్ వాడటం వల్ల కలిగే నష్టాలు ఇవే..

బ్లూ లైట్ వల్ల చెడు ప్రభావాలు

ఫోన్ వంటి ఇతర డిజిటల్ పరికరాల ద్వారా వెలువడే నీలి కాంతి కళ్ల రెటీనాపై ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఇది కంటి అలసట, డ్రై ఐ సింద్రోమ్, దృష్టి క్షీణతకు దారితీస్తుంది. కాబట్టి రాత్రిపూట లైట్లు లేకుండా చీకటిలో కూర్చొని ఫోన్ ఉపయోగించడం సరికాదు.కంటి చూపు మందగించడం

చీకట్లో ఎక్కువ సేపు మొబైల్ ఫోన్లు వాడటం వల్ల కంటి చూపు మందగించే అవకాశాలు ఎక్కువ. ఇది కాకుండా తలనొప్పి, కంటి చికాకు కూడా సంభవించవచ్చు. ఇది కళ్ళకు అస్సలు మంచిది కాదు. ఫలితంగా చూపు కోల్పోయే ప్రమాదం ఉంది.

నిద్రపై ప్రభావం

ఫోన్ నుంచి వెలువడే నీలి కాంతి నిద్రకు అవసరమైన మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి అంతరాయం కలిగిస్తుంది. దీనివల్ల నిద్ర నాణ్యత తగ్గుతుంది. నిద్రలేమికి దారి తీస్తుంది.

డిజిటల్ ఐ స్ట్రెయిన్

ఫోన్ స్క్రీన్‌ని నిరంతరం చూడటం వల్ల కళ్లు ఒత్తిడికి గురవుతాయి. దీనిని డిజిటల్ ఐ స్ట్రెయిన్ అంటారు. చూపు మందగించడం, కళ్లలో నీళు కారడం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఈ సమస్యలన్నింటి నుంచి బయటపడాలంటే రాత్రి చీకటిలో ఫోన్ వాడటం మానేయాలి. ఏదైనా ముఖ్యమైన పని అయితే ఫోన్‌ని ఉపయోగిస్తున్నప్పుడు స్క్రీన్ బ్రైట్‌నెస్‌ను తగ్గించవచ్చు. లేదంటే స్క్రీన్‌పై బ్లూ లైట్ ఫిల్టర్‌ను ఆన్ చేయవచ్చు. అంతేకాకుండా, ప్రతి వ్యక్తి 20-20-20 సూత్రాన్ని అనుసరించాలి. అంటే ప్రతి 20 నిమిషాల తర్వాత కంటికి 20 సెకన్ల పాటు విరామం ఇస్తూ 20 అడుగుల దూరాన ఉండే వస్తువులను చూసే ప్రయత్నం చేయాలి. అలాగే నిద్రపోవడానికి కనీసం 1 గంట ముందు ఫోన్ ఉపయోగించడం మానేయాలి. కంటి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి రెగ్యులర్‌గా చెకప్ చేసుకోవాలి.

# సూపర్ ఫీచర్స్‌తో నయా ఫోన్ రిలీజ్ చేసిన రెడ్‌మీ.



ఎంఐ కంపెనీ 2025వ సంవత్సరంలో తన మొదటి స్మార్ట్‌ఫోన్‌గా రెడ్‌మీ 14సీని మార్కెట్లో విడుదల చేసింది. ఈ ఫోన్ రెడ్ మీ 13 సీ సక్సెసర్‌గా లాంచ్ చేస్తున్నారు. ఈ ఫోన్ ధర రూ. 9,999గా ఉంది. ఈ ఫోన్ స్నాప్‌డ్రాగన్ 4 జనరేషన్ 2 చిప్‌సెట్‌తో ఆధారంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఈ ఫోన్‌లో 5160 ఎంఏహెచ్ బ్యాటరీ అందరినీ ఆకట్టుకుంటుంది. ఫోటోలు, వీడియోల కోసం 50 మెగాపిక్సెల్ కెమెరా కూడా ఆకట్టుకుంటుంది. ఈ ఫోన్ ఇప్పటికే మార్కెట్లో ఉన్న వీవో టీ3ఎక్స్ 5జీ స్మార్ట్‌ఫోన్‌కు గట్టి పోటీని ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. రెడ్‌మీ 14సీ మూడు వేరియంట్లలో లాంచ్ చేశారు. ఈ ఫోన్ దీని ప్రారంభ ధర రూ. 9,999గా ఉంది. 4 జీబీ ం 64 జీబీ స్టోరేజ్‌తో వనిల్లా వేరియంట్ ధర రూ. 9,999గా నిర్ణయించారు. 4జీబీ ం 128 జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ. 10,999గా ఉంటే 6జీబీ ం 128 జీబీ స్టోరేజ్ ఆప్షన్‌తో దాని వేరియంట్ ధర రూ. 11,999గా నిర్ణయించారు. ఈ ఫోన్ సేల్ జనవరి 10 నుంచి ప్రారంభం కానుంది. ఈ ఫోన్‌ను ఎంఐ కంపెనీ అధికారిక వెబ్‌సైట్, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ నుండి కొనుగోలు చేయవచ్చు. ఈ ఫోన్ 18 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్‌ని సపోర్ట్ చేస్తుంది. అలాగే ఈ ఫోన్‌తో పాటు 33 వాట్స్ ఛార్జర్‌ను కూడా అందిస్తుంది. ముఖ్యంగా అధునాతన ఏఐ ఫీచర్లు ఆకట్టుకుంటాయిన ఎంఐ ప్రతినిధులు చెబుతున్నారు.

రెడ్‌మీ 14సీ 5 జీ ఫోన్‌ను లాంచ్ కొద్ది రోజుల ముందు వివో తన ప్రసిద్ధ టీ3ఎక్స్ 5జీ స్మార్ట్‌ఫోన్ ధరను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు భారతదేశంలో వివో టీ3ఎక్స్ ధరను రూ. 1,000 తగ్గించింది. ఈ ఫోన్ ప్రారంభ ధర రూ. 12,499గా ఉంది. వివో టీ3 ఎక్స్ స్నాప్ డ్రాగన్ 6 జనరేషన్ 1 చిప్‌సెట్‌తో వస్తుంది. ఈ ఫోన్‌లో 6,000 ఎంఏహెచ్ బ్యాటరీని కలిగి ఉంది. ఈ ఫోన్ 44 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో వస్తుంది. ఈ ఫోన్‌లోని ప్రైమరీ కెమెరా 50-మెగాపిక్సెల్. ఈ ఫోన్‌లో ఫోటోగ్రఫీ, వీడియో కోసం డ్యూయల్ రియర్ కెమెరా సెటప్ ఉంది.

# కొత్త సంవత్సరంలో పాక్‌కు దెబ్బ మీద దెబ్బ..



కొత్త సంవత్సరం (2025) పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు అచ్చిరావడం లేదు. దక్షిణాఫ్రికా చేతిలో 0-2 తేడాతో టెస్ట్ సిరీస్ కోల్పోయి ఢీలా పడిన పాకిస్థాన్‌కు మరో షాక్ తగిలింది. స్లో ఓవర్ రేట్ కారణంగా పాక్ క్రికెట్ జట్టుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (%×జజ%) భారీ జరిమానా విధించింది. పాక్ జట్టు సభ్యులందరికీ మ్యాచ్ ఫీజులో 25శాతం కోత విధించింది. దీంతో పాటు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో 5 పాయింట్లను తగ్గించింది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా పాక్ ఇలా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. రెండో టెస్ట్ మ్యాచ్‌లో పాక్ ఏకంగా 10 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ఈ మ్యాచ్ పూర్తయ్యే సమయానికి పాకిస్థాన్ జట్టు ఐదు ఓవర్లు తక్కువగా వేసింది. దీంతో మ్యాచ్ రిఫరీ రిచర్డ్‌సన్ పాక్ జట్టుకు జరిమానా విధించినట్లు ఐసీసీ ఓ ప్రకటనలో పేర్కొంది. పాకిస్థాన్ జట్టు కెప్టెన్ షాన్ మసూద్ జరిమానాను అంగీకరించినట్లు ఐసీసీ పేర్కొంది. ఐసీసీ నిబంధనల ప్రకారం ఆటగాళ్లు.. నిర్ణీత గడువులోగా బౌలింగ్ చేయనిపక్షంలో ఆ ఓవర్‌కు వారి మ్యాచ్ ఫీజులో 5 శాతం కోత విధిస్తారు. అంతేకాకుండా డబ్ల్యూటీసీ పాయింట్లను కూడా తగ్గిస్తారు. ఇలా మొత్తం మ్యాచ్‌లో పాకిస్థాన్ ఏకంగా 5 ఓవర్లు ఆలస్యంగా వేసినందువల్ల ఆటగాళ్లందరి మొత్తం ఫీజులో 25శాతం కోత విధించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 10-01-25 (4).pmd 4 1/10/2025, 4:52 AM